# వాహనదారులు నిబంధనలు పాటించాల్సిందే : ఆర్టీఓ

వెంకటగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆర్టీఓ కిషోర్ కుమార్ వెంకటగిరి ఆర్టీసీ డిపోలో సింహపురి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవలు సందర్భంగా ఆటో డ్రైవర్స్, బస్ డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, లారి డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన మరియు ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అతి థులుగా హాజరై ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలో పాటించకపోతే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీవో కిషోర్

నిబంధన పాటించని వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సునీల్, ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఎక్కువ మందిని వాహనదారులను ఎక్కించుకోవడం, ట్రిపుల్ రైడింగ్ నేరమని తెలియజేశారు. స్థానిక డిపో మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాల సంఖ్య వెంకటగిరి డిపోలో చాలా తక్కువగా నమోద యిందని సంతోషాన్ని వ్యకం చేసారు. సింహపురి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిమెట్ల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత వారోత్సవాలు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహి ంచడం సంతోషమని తెలిపారు. సుమన్ ప్రజా దంతవైద్యాశాల దంత వైద్యులు సుమన్ మాట్లాడు తూ డ్రైవర్లు పొగాకు ఉత్పత్తులను తరచుగా నమలడంవల్ల దంతాలు త్వరగా పాడైపోతాయని కొన్నిసార్లు ఇవి క్యాన్సర్‌కి దారి తీస్తాయని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల వైద్యుల కావ్య మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి వారికి కంటి అద్దాలు మరియు కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పోచనేని ప్రవీణ్ కుమార్, తోకల సాయినికేష్ రాకేష్, రవాణా శాఖ అధికారులు ఆర్టీసీ ఎంప్లాయిస్, నాయకులు రత్నం, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సమస్యల పరిష్కారంపై...

# అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



ప్రజలనుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. గురువారం కుప్పం మండల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విద్యాధరి, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌లు ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. కాగా ప్రజలు వివిధ సమస్యలపై 98 వినతిపత్రాలను అందజేశారు. ప్రధానంగా రెవెన్యూ సమస్యల పైనే ప్రజలనుంచి ఫిర్యాదులు వస్తుండడంతో తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరిం చాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను అక్కడికక్కడే ఆయా శాఖల అధికారులకు అందజేశారు. శాఖల వారీగా అధికారులు సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కాగా రీసర్వే సమస్యలు, అడంగల్‌లో పేరు, ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు, పెన్షన్లు, పక్కా ఇళ్లు, మంజూరు చేయాలని కలెక్టరును ప్రజలు కోరారు. కాగా మండలంలో నిర్వహిస్తున్న అక్రమ క్వారీలు, జల్లి ఫ్యాక్టరీలపై తగు విచారణ చేయాలని, ఆవులనత్తం వద్దగల జల్లి ఫ్యాక్టరీ వద్ద రైతులు 39 రోజులుగా నిరసన తెలుపుతున్నారని వెంటనే తగు చర్యలు చేపట్టాలని మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ కలెక్టరును కోరారు. మండలంలోని కొటాలూరు పంచాయతీలో ప్రభుత్వ స్థలం అభివృద్ధి చేయడంతో పాటు యువత కోసం క్రీడామైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రాజే ంద్రన్, మాజీ సర్పంచ్ సంజీవరాజులు నాయుడు, పార్టీ అధ్యక్షుడు పొన్ను తదితరులు కలెక్టర్‌ను కోరారు. కుప్పం మున్సిపల్ పరిధి ఆర్‌కెఎం నగర్ వద్దగల డంపింగ్ యార్డులో రాత్రిపూట చెత్తను కాల్చుతున్నారని తద్వారా ఆరోగ్యసమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తేగా వెంటనే సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావును ఆదేశించారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్రనేత డాక్టర్ సురేష్‌బాబు, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్,కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, కమీషనర్ శ్రీనివాసరావు, డిఎస్పీ పార్థసారథి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల వ్యవస్థ బలోపేతానికి చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల వ్యవస్థను బలోపేతం చేయడానికి పలు చర్యలు చేపడు తున్నాయని, ఈ 2025 సంవత్సరంను అంతర్జాతీయ సహకారం సంవత్సరంగా ప్రకటించబడిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు నెలవారీగా పలు కార్యక్రమాల ప్రణాళిక రూపొందించి వాటి అమలు ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి పలువురు రైతులు, మహిళలు, యువతను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఛైర్మన్ హోదాలో జేసీ శుభం బన్సల్‌తో కలిసి జిల్లా సహకారం అభివృద్ధి కమిటి ( డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటి) ఏర్పాటుతో తొలి సమావేశం సంబంధిత సభ్యులతో నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. జిల్లా సహకార అధికారిణి, కన్వీనర్ ఎస్. లక్ష్మి నెలవారీగా సంవత్సరం పొడుగునా చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను కమిటికి వివరించారు. ఈ సమావేశంలో డీడీఎం నాబార్డ్ సునీల్, డీసీసీబీ సీఈవో చిత్తూరు, నెల్లూరు, ఎఫ్‌సీఐ మేనేజర్ నెల్లూరు నారాయణ స్వామి, డెప్యూటీ సీఈవో జుబేద బేగం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజు, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు సుమతి, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా మాతా శిశు మరణాల జరగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలి:**



జిల్లాలో మాతా శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, టీనేజీ ప్రెగ్నెన్సీ వలన కలిగే ఆరోగ్య సమస్యలు గురించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ మాతా శిశు మరణాలపై జిల్లా వైద్యాశాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాల పట్ల వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏ తల్లి కూడా జన్మనిస్తూ మరణించకూడదని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాల శాతం పెంచాలని అవసరం అయితే తప్ప సిజేరియన్ ఆపరేషన్‌లు చేయరాదన్నారు. హై రిస్కు కేసులు వచ్చినప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యం అందేలా చూడాలన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాలు పై ఏమైనా తప్పిదాలు ఉన్నట్లు తెలిసిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ శాంతకుమారి, మెటర్నటీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథిరెడ్డి, ఠాకూర్, డాక్టర్ విజయభాస్కర్, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హతమార్చిన భార్య!

-2 సంవత్సరాల అనంతరం వెలుగులోకి వచ్చిన ఉదాంతం



పోలీసులు నిందితులను రిమాండ్ చూపుతున్న దృశ్యం

ఐరాల,ఫిబ్రవరి 13ప్రభాతవార్త: తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలసి భర్తను హతమార్చి బావిలో పడవేసిన సంఘటన 2 సంవత్సరాల అనంతరం వెలుగు చూసింది.స్థానిక ఎస్ఐ నరసింహులు కథనం మేరకు..మండలంలోని నయనంపల్లె గ్రామానికి చెందిన బి.రెడ్డెప్ప భార్య బి.కామేశ్వరికి కంచంవారి ఇండ్లు గ్రామానికి చెందిన కే.సుధాకర్‌తో గత కొంత కాలంగా అక్రమ సంబంధ కొనసాగుతుంది.ఈ నేపధ్యంలో తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త రెడ్డెప్ప అడ్డు తొలగించుకోవాని ప్రియుడు సుధాకర్‌తో కలసి పథకం వేసింది.ఇందులో భాగంగా 2022 నవంబర్ 17న రెడ్డెప్ప ఇంటి వద్ద నిద్రిస్తుండగా ఆతని భార్య కావేశ్వరి తన ప్రియుడు సుధాకర్‌తో కలసి బండరాయితో కొట్టి హత్య చేశారు.అనంతరం ఎవరికి అనుమానం రాకుండా మృతదేహాన్ని ప్లాస్టిక్ పట్టలో చుట్టి బండరాళ్లు కట్టి గ్రామానికి కిలోమీటరు దూరంలోని బావిలో పడవేశారు.అనంతరం ఏమి తెలియనట్లు 2023 జనవరి 7న తన భర్త కనబడడం లేదని తన భార్య కావేశ్వరి ఐరాల పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.పోలీసుల విచారణలో భార్య కామేశ్వరి పై అనుమానం రావడంతో పోలీసులు తమదైన శైలిలో కామేశ్వరిను విచారించగా విషయం బట్టబయలైంది.దీంతో పోలీసులు కామేశ్వరి, ప్రియుడు సుధాకర్‌లపై కేసు నమోదు చేసి గురువారం బావిలోని మృతదేహాన్ని వెలికి తీసి ఐరాల తహసీల్దార్ సమక్ష్యంలో పంచనామా నిర్వహించారు.ఈ మేరకు ముద్దాయిలను అదుపులో తీసుకుని రిమాండుకు తరలించామని ఎస్ఐ తెలిపారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కన్నులపండువగా ...

# దోపోత్సవం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం ఆలయంలో దోపు ఉత్సవాన్ని నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాలకు సంబందించి స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అయితే ఈ వస్త్రాలను కొందరు దొంగలు దోచుకుపోవడంతో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన తొండమాన్‌చక్రవర్తి మారువేషంలో వెళ్ళి పట్టువస్త్రాలను తిరిగి తీసుకువచ్చి స్వామి అమ్మవార్లకు అందిస్తారు. దీనినే దోపోత్సవం అంటారు. పురాతన కాలం నుంచి ఆలయంలో ప్రతి ఏడాది ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఆలయంలోని అలంకారమండపంలో స్వామిఅమ్మవార్లతో పాటు తొండమాన్‌చక్రవర్తిని ప్రత్యేకంగా అలంకరించి సప్పరాలపై ఆశీనుల్నిచేసి పురవీధుల్లో గ్రామోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.పట్టణంలోని ప్రతి నవగ్రహ సంధి వినాయక ఆలయాల వద్ద కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం, ఎస్ఓ నాగభూషణం యాదవ్ అర్చకులు రామకృష్ణశర్మ,పలువురు ఆలయాధికారులు పాల్గొన్నారు.

**ఉత్సవ నిర్వహణ బాధ్యతలకు ప్రత్యేక సిబ్బంది:**

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల బాధ్యతకు కొందరు ఉద్యోగులకు ఇఓ టి.బాపిరెడ్డి నియమించారు. ఉత్సవాలు, ఆలయంలోపల కార్యక్రమాలకు సంబంధించి నియమించిన సిబ్బందిదే బాధ్యత అని పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి మార్చి 6 వరకు వారే బాధ్యులుగా ఉంటారు. ఆలయం లోపల ప్రతి నిత్యం జరుగు కైంకర్యములు రోజు వారి ఉగ్రవాదులకు జరగవలసిన మర్యాదలకు క్యూలైన్ల నిర్వహణ అతిధుల సేవలకు ఎఇఓ లోకేష్‌బాబు, పర్యవేక్షకులు సి.నాగభూషణం, ఆలయ తనిఖీదారులు ఆర్ సుబ్రమణ్యం, ఎస్ సుదర్శనం జమేదార్ వి.సుధాకర్, సి.దామోదరంలకు అప్పగించారు. ఉత్సవ తనిఖీ దారులు ఉత్సవాల సందర్భంగా సిబ్బంది సమన్వయంతో పూల అలంకరణలు,శ్రీపాద కూలీలను ఉత్సవ కాలంలో సకాలంలో హారయ్యేటట్లు చూడటానికి సి.లోకేష్‌బాబు, హరియాదవ్, యం.ధర్మయ్య, యం.మునిశేఖర్, యం.శేఖర్, వి.రజనీకాంత్, బత్తెయ్యలకు బాధ్యతలు అప్పగించారు. ఉత్సవాల సమయంలో స్థానాచార్యులకు ప్రతి రోజూ ఒక దివిటి సెక్యూరిటి గార్డులుగా ఆర్.సుబ్రమణ్యం, యస్.సుదర్శనం(టెంపుల్ ఇన్సెపెక్టర్) గ్రామోత్సవం నిర్వహణకు సక్రమంగా నిర్వహించుటకు బాధనయతలను రికార్డు అసిస్టెంట్ ఓ సురేష్, యం.బాలసుబ్రమణ్యం తాళాలు టెంపుల్ ఇన్సెపెక్టర్ల వద్ద ఉంచాలని ఆదేశించారు.ఉత్సవాలతో పాటు కళాకారుల నిర్వహణకు భద్రత బాధ్యతను అర్చకులు శ్రీ మన్నానారాయణను నియమించారు.

# అపోహాలతో ఆందోళన వద్దు!

-వలస పక్షలతోనే బర్డ్ ఫ్లూ వ్యాధి సంక్రమణ -ఉష్ణోగ్రతలు పెరిగితే వ్యాధి లక్షణాలు తగ్గుముఖం-100 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడికించి తినవచ్చు

-వెటర్నరీ వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్,ఇంచార్జి రిజిస్ట్రార్ సీహెచ్ శ్రీలత



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సీహెచ్ శ్రీలత

తిరుపతి విద్య, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: బర్డ్ ఫ్లూ వ్యాధితో ఆందోళ చెందవలసిన అవసరం లేదని,అప్రమత్తత, నివారణా చర్యలతో కట్టడి చేయవచ్చని ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ ఇంచార్జ్ రిజిస్ట్రార్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సీహెచ్ శ్రీలత పేర్కొన్నారు. గురువారం వర్సిటీలో ఆమె మీడియాతో మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ వ్యాధిని ఏవియన్ ఇన్ఫ్లుయన్జా అంటారని, శీతాకాలంలో తక్కువ ఉష్ణోగ్రత సమయంలో పక్షులు, కోళ్లకు ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కోళ్లలో శ్వాసకోస లక్షణాలు కనిపిస్తాయని, వలస పక్షలతోనే వ్యాధి సంక్రమణ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. విదేశాల నుంచి వచ్చే వలస పక్షులు రెక్కలు ఊడి నీళ్లలో పడి ఆ నీళ్ళను కోళ్ళు త్రాగటం వల్ల ఈ వ్యాది అధికమవుతుందన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగితే వ్యాధి లక్షణాలు క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉభయగోదావరి జిల్లాల్లో ఎక్కువగా కేసులు నమోదయ్యాయని చెప్పారు. కోళ్లలో వ్యాధి లక్షణాలు ప్రధానం దాణా తినకపోవడం, నోటి నుంచి ద్రవాలు కారడం, తలవాపు, మెడ, కాళ్లు వంకరతిరగడం, నీరసించి నడవలేకపోవడం, నీళ్లవిరోచనాలు వంటివి లక్షణాలు ఉంటే వ్యాధి సంక్రమించినట్లు గుర్తించాలన్నారు. ప్రస్తుతం వ్యాధికి టీకా లేనందువల్ల నివారణ ఒక్కటే మార్గ మని చెప్పారు. వ్యాధి సోకిన కోళ్లఫారాల నుంచి రవాణాను అరికట్టడం, ఫౌల్ట్రీలలో పనిచేసే వ్యక్తులు పీపీఈ కిట్లను ఉపయోగించడం, మరణించిన కోళ్లను భూమిలో గోతితీసి పూడ్చి పెట్టడం, విధిగా బ్లీచింగ్పు వాడటం చేయాలని సూచించారు. వ్యాధి సోకిన కోడిమాంసాన్ని ప్రజలు వాడకుండా, ఆరోగ్య వంతమైన కోడిమాంసాన్ని, గుడ్లను 100డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడికించి తీసుకోవచ్చని చెప్పారు. కోళ్ల రైతులు పౌల్ట్రీలలో అప్రమత్తంగా ఉండాలని ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఈ సమావేశంలో వర్సిటీ అధ్యాపకలు, వైద్యులు పాల్గొన్నారు.

# వెటర్నరీ జూడాల సమ్మె ఉధృతం

-11వరోజు చేరిన నిరసన-పశువైద్యశాలలో స్తంభించిన ఓపీ, ఓటీలు



తిరుపతి విద్య, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో జూడాల సమ్మె తారాస్థాయికి చేరింది. గౌరవ వేతనాన్నిపెంచాలంటూ నిరవధిక నిరసన 11వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా గురువారం వర్సిటీలో పశు వైద్యశాలలో అన్ని రకాల ఓపీలు, ఓటీలను వెటర్నరీ జూడాలు స్తంభింప జేశారు. దీంతో రైతులు, పెట్ యజమానులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు వైద్య విద్యార్థుల సమ్మెతో వైద్యశాల నుంచి వెనుదిరగాల్సి వచ్చింది. పశువైద్యశాల ఎదుట పెద్ద సంఖ్యలో యూజీ, పీజీ విద్యార్థులు స్టైఫండ్ పెంచాలని, న్యాయం చేసేవరకు సమ్మె విరమించ మంటూ నినదిస్తూ బైటాయించారు. జూడాల ఆర్థిక ఇబ్బందులు, రైతులకు వారు అందిస్తున్న సేవలపై నాటికలను ప్రదర్శించి తమ గోడును వినూత్న రీతిలో ప్రభుత్వానికి తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 11రోజులుగా విధులు బహిష్కరించి న్యాయమైన డిమాండు కోసం పోరాడుతుంటే ప్రభుత్వం, వర్సిటీ అధికారులు స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీ విద్యార్థులకు రూ.25వేలు, పీజీ విద్యార్థులకు రూ.50వేలు, పీహెచ్ విద్యార్థులకు రూ.75వేలు గౌరవవేతనం ఇచ్చేవరకు సమ్మెను విరమించేది లేదని హెచ్చరించారు. ప్రజలు, రైతుల తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# చియ్యవరం సంఘమిత్రలపై కేసు నమోదు

-బ్యాంకు నుంచి వివరాలను సేకరిస్తాం : పోలీసు అధికారులు



నిరసన వ్యక్తం చేస్తున్న చియ్యవరం గ్రామ మహిళా సంఘాల సభ్యులు (ఫైల్‌ఫోటో)

తొట్టంబేడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :చియ్యవరంలో వెలుగు అక్రమాలకు పాల్పడిన సంఘమిత్రలు మునిలక్ష్మి, మునిశేఖర్‌లపై గ్రామ మహిళలు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదుచేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలోని చియ్యవరం గ్రామంలో నిరుపేద సంఘమిత్రలు పొదుపు చేసుకున్న సొమ్ములు రూ.2.16కోట్లు ఇద్దరు సంఘమిత్రలు స్వాహా చేసినట్లు ఉన్నత స్థాయి విచారణలో తెటతెల్లమైన విషయం విదితమే. అయితే రూ.54 లక్షలు రికవరి చేసినట్లు వివరించారు.గత కొద్ది కాలంగా ఇద్దరు నిర్వాహకులు పొదుపరుల నమ్మకాన్ని వమ్ము చేసి రాజకీయ ముసుగులో కోట్లు స్వాహా చేసారు. అయితే గతంలో కూడా విచారణలు జరిపినా రాజకీయ మద్దతుతో చర్యల్లేదు. ప్రస్తుతం మరో సారి విచారణ జరిపారు. స్వాహ వాస్తమేనని నిగ్గు తేల్చారు. తర్వాత తూతూ మంత్రంగా చర్యలుతీసుకున్నారు. అయితే శివరాత్రి సమీక్షకు విచ్చేసిన దేవాదాయశాఖ, రెవెన్యూశాఖ మంత్రులకు మహిళా సంఘాల లీడర్లు వినతిపత్రాలుఇచ్చి తమ గోడును వెళ్ళబోసుకున్న విషయం విదితమే. ఇద్దరు సంఘమిత్రలు చేతిన చేతివాటానికి బ్యాంకు అధికారులు .మండలంలోని వెలుగు కార్యాలయంలో గతంలో ఎపిఎంగా ఉన్న గురుమూర్తి హయాంలో మండలంలోని సంఘమిత్రలుగా పనిచేస్తున్న మునిలక్ష్మి, మునిశేఖర్‌లు రూ.2.16 కోట్లు పైగా స్వాహా చేసిన విషయం విదితమే. ఈనేపధ్యంలో విషయం బయటపడడంతో పత్రికల్లో వార్తలు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి పంచాయతీల్లో అక్రమాలుపై విచారణ చేపట్టాలనిఆదేశించారు. ఒక్క చియ్యవరం లోనే కాకుండా గుండేలిగుంట, చోడవరం, కాసరం, రాంబట్లపల్లిలో ప్రత్యేక బృందాలు గతంలో విచారణ చేసి తూతూ మంత్రంగా ముగించారు. వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, సంఘమిత్రలు గ్రామాల్లో నిరక్షరాస్యులైన మహిళలను ఆసరాగా చేసుకుని వారి నిధులను స్వాహాచేస్తున్నారు. ఒక్క చియ్యవరం గ్రామంలోనే రూ.2.16కోట్లు స్వాహాచేశారంటే ఇందులో రూ.54లక్షలు రికవరీ చేశారు. మిగిలిన నగదు ఎప్పుడు చెల్లిస్తారో తెలియడం లేదు. స్వాహాచేసిన నగదుతో సంఘమిత్రలు తిరుపతిలోని అపార్టుమెంట్లు కొనుగోలు చేసి దర్జాగా తిరుగుతున్నారని మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో గ్రామంలో ఉన్న మహిళలకు బ్యాంకు అధికారులు నోటీసులు పంపుతున్నారని మంత్రులు, ఎంఎల్ఏకు తెలిపారు. దీంతో గ్రామ సమాఖ్య మహిళా సంఘ సభ్యులు తొట్టంబేడు పోలీసులకు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ సంఘమిత్రలుగా ఉన్న మునిలక్ష్మి,మునిశేఖర్‌లపై కేసునమోదుచేసిన ఎఫ్ఐఆర్ పూర్తయినట్లు తెలిపారు. యూనియన్ బ్యాంకు నుంచి పూర్తిస్థాయిలో వివరాలు తెప్పించుకుని ఎవరెవరు తప్పుచేశారో వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. ఇందులో బ్యాంకు అధికారుల చేతివాటం ఏదైనా ఉందా అన్నకోణంలో విచారణ చేస్తున్నామన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధం



దగ్ధంమౌతున్న కారు

తవణంపల్లె, ఫిబ్రవరి 13ప్రభాతవార్త: షార్ట్ సర్క్యూట్‌తో కారణంగా, ఆకస్మతుగా మంటలు చెలరేగడంతో, కారు దగ్ధంమైన సంఘటన మండలంలోని అరగొండ-చిత్తూరు రహదారి ఐరాలక్రాస్‌లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. తిరుపతికి చెందిన ముగ్గురు భక్తులు, తిరుపతి నుండి బయలుదేరి తమిళనాడు రాష్ట్రం వెలూరు గోల్డ్ టెంపుల్‌ను దర్శించుకుని, తిరిగి కాణిపాకం ఆలయ దర్శనార్థం బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు ఐరాల క్రాస్ వద్దకు చేరుకోగానే ఇంజన్‌లో షార్ట్ సర్క్యూట్ జరగింది. దీనితో డ్రైవర్ అప్రమత్తమైన, కారు నిలిపి, బ్యానెట్ తెరుచే లోగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడ వున్న స్థానికులు హుటాహుటీనా దగ్గరలోని పెట్రోల్ బంకు దగ్గర వున్న అగ్నిమాపక యంత్రాలను తెచ్చిన మంటలను ఆర్పడం ప్రయత్నం చేశారు. అయితే మంటలు అదుపు కాకపోవడంతో కారు పూర్తిగా దగ్ధంమైనట్లు తెలిసింది. కారులో ప్రయాణిస్తున్న భక్తులు, డ్రైవర్ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. వారు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించినా, వారు సమయానికి సంఘటనా స్థలానికి చేరుకోక పోవడంతో కారు పూర్తిగా దగ్ధంమైంది.

# ఘనంగా శ్రీకోదండరామస్వామి పేట ఉత్సవం



తిరుపతిరూరల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త: తిరుపతిలోని శ్రీకోదండరామస్వామి పేట ఉత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీసీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులను కూపుచంద్రపేట గ్రామానికి ఊరేగింపుగా తీసుకెళ్లడం ఆనవాయితీ. ఉదయం 6గంటలకు ఆలయం నుండి స్వామి అమ్మవార్ల ఉత్తవమూర్తులు ఊరేగింపుగా బయల్దేరారు. ఉదయం 8:30గంటలకు తిరుపతికి 8కిలోమీటర్ల దూరంలో ఉన్న కూపుచంద్రపేటకు చేరుకుంది. అక్కడ ఉదయం 10 నుండి 11:30 గంటల వరకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు ఊంజల్ సేవ నిర్వహించారు. సాయంత్రం 5:30గంటలకు అక్కడి నుండి బయల్దేరి రాత్రి 9గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి పురస్కరించుకుని ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఉదయం, సాయంత్రం స్వామి ఊరేగింపులో టిటిడి హిందూధర్మ ప్రధాన పరిషత్ దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, డిప్యూటీ ఇవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షబ్-ఎ- బరాత్ పర్వదినం

కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : కుప్పం నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరులు గురువారం షాబాన్ మాసంలో వచ్చే షబ్ -ఎ - బరాత్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మసీదుల్లో రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. షబ్ ఎ బరాత్ సందర్భంగా తాము చేసిన తప్పులను దైవం ఎదుట అంగీకరించి క్షమాపణ కోరితే అల్లాహ్ క్షమిస్తారని మత గురువులు పేర్కొన్నారు. రానున్న పవిత్ర రమజాన్ మాసంను భక్తిశ్రద్ధలతో ఆచరించాలని సూచించారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులు తమ పూర్వీకుల సమాధుల వద్ద రాత్రి ప్రత్యేక దువా చేపట్టారు.

## ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్న అధికారులు

పలమనేరు,ఫిబ్రవరి 13ప్రభాతవార్త:



ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికావడం జరిగిందని వచ్చిన సమాచారం మేరకు గురువారం మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి సిబ్బందితో స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ పలమనేరు పట్టణంలోని జె.సి నగర్ నందు ఓ ప్రైవేటు లేఔట్ వారు ప్రభుత్వనికి 10శాతం స్థలాన్ని అప్పగించారని, ఆ స్థలం ఆక్రమణకు గురైనట్లు వచ్చిన సమాచారం మేరకు స్థలాన్ని సర్వే చేపట్టి హద్దు రాళ్ళను ఏర్పాటు చేసి ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు పులిగుండులో ఆకాశవాణి రైతు సదస్సు

చిత్తూరు,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



పెనుమూరు మండలం పులిగుండేశ్వర ఎఫ్.సి.పి మ్యాంగో భవన్ నందు శనివారం ఆకాశవాణి తిరుపతి కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు రైతు దినోత్సవ సదస్సు నిర్వహించనుంది. ఈ సదస్సుకు జిల్లా స్థాయి వ్యవసాయ,దాని అనుభంద శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులకు ఆధునిక వ్యవసాయపై మెలుకువులను వివరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకుని మెరుగైన,ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని సంబంధించి పులిగుండేశ్వర ప్రకృతి రైతు సంఘం అధ్యక్షులు హరిక్రిష్ణారెడ్డి, తిరుపతి ఆకాశవాణి కేంద్ర సంచాలకులు ఎం.సుధాకర్, కలెక్టర్ సుమింత్ కుమార్, జాయింట్ కలెక్టర్ విద్యాధరిలను ఆహ్వానించారు.

## పాత బస్టాండ్ వర్తకులకు వైకాపా అండగా ఉంటుంది

-నేడు వ్యాపారులతో కలసి ధర్నాకు సిద్ధం

-అడ్డుకోవడానికి మరోవైపు పోలీసుల యత్నం

చిత్తూరు,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: చిత్తూరు కాసు బ్రమానందరెడ్డి మున్సిపల్ బస్టాండ్ ఆవరణలోని దుకాణదారులను ఖాళీ చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసు జారీ చేయడంతో ప్రతిపక్ష వైకాపా నాయకులు వర్తకులకు ఓ ప్రకటనలో మద్దతు తెలిపింది. తమను దౌర్జన్యంగా పాతబస్టాండు నుండి తరలించటానికి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు సిద్ధం కావడాన్ని నిరసిస్తు వర్తకులు పాత మున్సిపల్ బస్టాండ్ వద్ద దర్నాకు పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ క్రమంలో పోలీసులు చిత్తూరు మున్సిపల్ పాత బస్టాండ్ వర్తకులకు నిరసనకు ఎలాంటి అనుమతి లేదని మున్సిపల్ బస్టాండ్‌లో ధర్నా నిర్వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ క్రమంలో నేడు మున్సిపల్ పాతబస్టాండ్ వద్ద ఎటువంటి పరిస్థితులు చోటుచేసుకుంటుందో చూడాల్సి ఉంది.

## తులసియాదవ్‌ను సన్మానించిన వైకాపా ఇంచార్జ్ కృపాలక్ష్మీ

పాలసముద్రం,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



పాలసముద్రం మండలం వైకాపా అధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన తులసి యాదవ్‌ను జీడి నెల్లూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ కృపాలక్ష్మీ గురువారం సన్మానించారు. జిడినెల్లూరు నియోజ వర్గంలో 6 మండలాలకు వైకాపా అధ్యక్షు లుగా నియమితులైన నాయకులు గురువా రం పుత్తూరులోని నివాసంలో నియోజకవర్గం ఇంచార్జ్‌ని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వైకాపా నియోజకవర్గ ఇంచార్జ్ నూతన మండల అధ్యక్షులుగా ఎంపికైన నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా పాల సముద్రం వైకాపా మండల అధ్యక్షులు తులసి యాదవ్ మాట్లాడుతూ తనను మరోసారి మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ కృపాలక్ష్మీకి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో వైకాపా బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను తనిఖీ చేసిన కమీషనర్

చిత్తూరు,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



చిత్తూరు మున్సిపల్ కార్పో రేషన్ పరిధిలో ఫారెస్ట్‌లో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ కమీషనర్ నరసింహ ప్రసాద్ గురు వారం తనిఖీ చేశారు. పి.వి.కె.యన్ డిగ్రీ కళాశాల వద్ద జరుగుతున్న రోడ్డు పనులను కమీషనర్ పరిశీలించి కాంట్రాక్టర్లకు పలు సూచనలు సలహాలను అందించారు. రోడ్డు నిర్మాణంలో మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షన తప్పక ఉండాలని, చిత్తూరు-వేలూరు రోడ్డులో బిసి భవన్ నుండి మ్యాంగో భవన్ వరకు రూ.కోటి తో ఫారెస్ట్ రోడ్డు విస్తరణ,అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ ఇంజనీరింగ్ అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డి,ఎఇ లోకేష్ పాల్గొన్నారు.

## రీ సర్వేసమస్యలను పరిష్కరించుటకే గ్రామసభ



**తిరుపతిరూరల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త:** రీ సర్వేలో నెలకున్న భూ సమస్యలు పరిష్కరించుకు గ్రామసభ నిర్వహించినట్లు తిరుపతిరూరల్ తహశీల్దార్ రామాంజులనాయక్ తెలిపారు. తిరుపతిరూరల్ మండలం సి.గొల్లపల్లి గ్రామ పంచాయతీలో భూ రీ సర్వేలో నెలకున్న సమస్యలు పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహించారు. గతంలో నిర్వహించిన రీ సర్వేలో భూ సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. రీ సర్వేలో నెలకున్న సమస్యలను నివృతి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే డి.టి. మోహన్‌బాబు, సర్వేయర్ హేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇఓ

కల్లూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లి కావేటిగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం మండల ప్రత్యేక అధికారిణి చిట్టెమ్మ తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యా బోధన, మౌలిక వసతులు, మధ్యాహ్నం భోజనం పథకం అమలు తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి చిట్టెమ్మ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు బోధనలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం ఎల్లంకి వారి పల్లి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహంలో సౌకర్యాలు వసతుల గురించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, హెచ్ఎంలు మంజు వాణి, హరి శంకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, సిఆర్‌పి యూసఫ్ మహమ్మద్, మునీర్ అహ్మద్, అంగనవాడి కార్యకర్త షమీం తదితరులు పాల్గొన్నారు

## ఆలయ కుంభాభిషేకానికి మాజీ మంత్రి ఆహ్వానం

కల్లూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



పులిచెర్లలోని శ్రీఎల్లమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట, గోపుర మహా కుంభాభిషేకానికి ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి ఆర్కే రోజాను ఆహ్వానిస్తూ ఆలయ ధర్మకర్త జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ మాజీ చైర్మన్ గోటూరి మురళీమోహన్‌రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. రాయల్ మోహన్, మహేశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, రామ్ కుమార్ రెడ్డి, శ్రీధర్, కుమార్‌రెడ్డి, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

– ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



సిఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. గురువారం స్థానిక బాలికల హైస్కూల్‌లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధ్వర్యంలో కంటి సమస్య ఎదుర్కొంటున్న విద్యార్థినులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆదేశాలతో ఇటీవలే జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ కుప్పం నియోజకవర్గవ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీతో పాటు శస్త్ర చికిత్సలు చేయించారన్నారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, హెచ్ఎం వెంకటేశ్వరబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజుకాల్వల ఆక్రమణలపై అధికారుల చర్యలు

కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



మున్సిపల్ పరిధిలో రాజు కాల్వలు ఉన్న ప్రాంతాల్లో ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. గురువారం స్థానిక 19వవార్డు నుంచి పలు ప్రాంతాల్లో టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది రాజు కాలువ ప్రాంతాలు, ఆక్రమణలను పరిశీలించారు. రాజు కాలువలు ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు, లేఔట్లకు కాలువలు ఆక్రమించి ఉంటే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ప్రజలు స్వచ్ఛ ందంగా ఆక్రమణలు తొలగించుకుని అధికారులకు సహకరించాలని కోరారు.



## నారా లోకేష్‌ను కలసిన మంజునాథ్

కుప్పంరూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కుప్పం పట్టణ చిరువ్యాపారుల సంఘం అధ్యక్షుడు మంజునాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మంత్రి లోకేష్‌ను కలిసి వివిధ సమస్యలను మంత్రికి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కుప్పం అర్బన్ ఎస్సైగా బాబు బాధ్యతలు



కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా కె.బాబు బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇదివరకు వి.కోట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించేవారు. తాజాగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు వి.కోట ఎస్సైగా ఉన్న బాబును కుప్పం అర్బన్ పిఎస్‌కు బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహక రించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడ్తామన్నారు.

## జాతీయ స్థాయి రోబోటిక్ పోటీల్లో...

మదర్ తెరిసా విద్యార్థుల ప్రతిభ

పెద్దపంజాణి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :




చెన్నై విఐటి యూనివర్సిటీలో జరిగిన ఆరవ జాతీయ స్థాయి రోబోటిక్ పోటీల్లో మదర్ తెరిసా పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు తెలిపారు. పాఠశాలనుంచి నలుగురు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. శివరాజ్ ప్రథమ, మోహన కృష్ణ అనే విద్యార్థి ద్వితీయ బహుమతులు సాధించారన్నారు. ఈసందర్భంగా వారిని కరస్పాండెంట్ అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ బర్క్‌మన్ మాట్లాడుతూ విద్యార్థులకు ముందు టెక్నాలజీ, శాస్త్ర సా ంకేతిక రంగాల్లో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు తమ పాఠశాల అన్ని రకాల వసతులు

## చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## శ్రీ మసెమ్మ తల్లి సేవలో వేణుగోపాల్ రెడ్డి

పుంగనూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



ఏటా అంగరంగ వైభవంగా పుంగనూరు మండలం పంచాయతీ కురపల్లిలో జరిగే శ్రీ మసెమ్మ జాతరలో భాగంగా నియోజకవర్గ జనసేన నాయకుడు, ఎన్.వేణుగోపాల్ రెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకుని దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు శ్రీ గంగమ్మ జాతర, కురపల్లి శ్రీ మసెమ్మ జాతరలు పుంగనూరు చరిత్రలో గొప్ప అధ్యాయాలని పేర్కొన్నారు. ఆలయాల ఊరుగా పేరుగాంచిన పుంగనూరు నలువైపులా శక్తి దేవతలుగా పేర్కొనబడే అమ్మవారి ఆలయాలు నెలకొని ఉండడం చాలా గొప్ప విశేషం అన్నారు. శ్రీ మసెమ్మకు చీర సారే కానుకలు అందించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి,నరేంద్ర రెడ్డి,నారాయణరెడ్డి, చిన్నా రాయల్, నరేష్ రాయల్, చైతన్య రాయల్, చిన్న ఎన్‌విఆర్ ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగుల అభినందన

పుంగనూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



ఆర్టీసీ డిపో పరిధిలో నుంచి వివిధ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగైన నేపథ్యంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవల అందజేస్తున్న ఉద్యోగులకు డిపో అధికారులు ప్రోత్సాహకాలు బహుమతులు ప్రకటించారు. ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లు బి.ఎ ఖాన్, కె. అన్వర్, ఇంటర్ స్టేట్ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ కె.సి.రెడ్డెప్ప, పల్లెవెలుగు సర్వీసు సురేష్‌లకు నగదు బహుమతులను డిపో మేనేజర్ కె.సుధాకరయ్య అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన కూడా ఇంధన పొదుపు చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ట్రాఫిక్ సూపర్‌వైజర్స్, ట్రాఫిక్, గ్యారేజీ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమసెమ్మ సేవలో చల్లా

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



మండలంలోని అరడి గుంట పంచాయతీ కురపల్లెలో గురువారం జరిగిన మసెమ్మ జాతరలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చల్లా రామచంద్రారెడ్డి పుంగనూరుతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు పాల్గొనే కార్యక్రమంలో ఆయన బుధవారం సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట రామకృష్ణం రాజు మాధవరెడ్డి సివిరెడ్డితో పాటు పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.

## గురువారం పూజలందుకొన్న షిర్డీసాయిబాబా

చౌడేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో స్వామికి గురువారం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానార్చకుడు పృద్వీనవీన్ ఆధ్వర్యంలో ఉదయాన్నే షిర్డీసాయిబాబాకు పలు రకాల పుష్పాలు, వివిధ పానీయాలతో సాంప్రదాయబద్ధంగా అభిషేకం అనంతరం అలంకరణ గావించారు. కాగడా హారతితో ఆలయం బాబా నామస్మరణతో మార్మోగింది. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు, ఉభయదారులచే పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## 19న బోయకొండలో గంగమ్మకు లక్ష కుంకుమార్చన:ఇఓ

చౌడేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ఈనెల 19నుంచి 21 వరకు లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. ఆయన కొండపైగల కార్యాలయంలో మాట్లాడుతూ లోక కళ్యాణార్థం యేటా మాఘమాసంలో నిర్వహించే కుంకుమార్చనకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కుంకుమార్చనకు తరలి వచ్చే భక్తులకు మౌళిక వసతులు సమకూర్చామన్నారు. భక్తులు లక్ష కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆయన కోరారు.

## 15న మండల సర్వసభ్య సమావేశం

చౌడేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ఈనెల 15న మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ లీలామాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిపాలనా భవనంలో నిర్వహించే సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆమె కోరారు.

## రైతులు విశిష్ట గుర్తింపు కార్డు తప్పక పొందాలి

పూతలపట్టు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



ప్రభుత్వ పథకాలలో లబ్ధి కలగాలంటే రైతులు తప్పక ప్రభుత్వం అందించే విశిష్ట గుర్తింపు కార్డుల పొందాలని వ్యవసాయ అధికారి మధురవాణి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు 28 ఫిబ్రవరి లోపల నమోదు చేసుకోవాలి అని తెలిపారు. దీని కొరకు రైతులు వెంటనే రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లాలని, మీ పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు, ఆధార్‌కి లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలను అందించాలని తెలిపారు. రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ లో పేరును నమోదు చేసుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయాలను ఇతర రైతులకు కూడా తెలియజేయాలని, వారికి సహాయం చేయండని తెలిపారు. ఈ సమాచారాన్ని రైతులందరికీ చేరవేసేటట్లు గ్రామంలో ఉన్న యువతలు విద్యావేత్తలు వ్యవసాయ విధేయులు, రైతులకు వ్యవసాయాధికారి కోరారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల వేళలు మార్చాలి : ఏపిటిఎఫ్

తొట్టంబేడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :




స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మార్పు చేయాలని ఏపిటిఎఫ్ తిరుపతి జిల్లా శాఖ అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు బి.మురళీ కృష్ణ, బి.బాలసు బ్రమణ్యంలు సంయుక్తంగా డిమాండ్ చేశారు. నూతనంగా విద్యాశాఖచే విడుదల చేయబడిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల షెడ్యూల్ ప్రకారం ఉపాధ్యాయులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాలన్నారు. ఈ విధానం వల్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తిరుగు ప్రయాణం కోసం ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడనున్నాయన్నారు. విద్యార్థులు ఉదయం పాఠశాలకు వారివారి సౌకర్య వసతులను బట్టి పాఠశాలకు చేరుకుంటారని అదేవిధంగా సాయంత్రం ఇంటికి వెళ్ళేందుకు తగిన ఏర్పాట్లును చేసుకుని ఉంటారని ప్రైవేటు ఆటోలో కానీ ఇంటికి చేరే విధంగా తల్లిదండ్రులు తగిన ఏర్పాట్లును వారి పిల్లలకు చేసి ఉంటారన్నారు. కాంప్లెక్స్ సౌకర్యాలు లేక ఇబ్బంది కలుగుతుందని కాంప్లెక్స్ సమావేశాలు ఐదు గంటల వరకు నిర్వహించడం వల్ల ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.వెంకటాద్రి, పట్టణ అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు సురేష్‌బాబు, చంద్రశేఖర్, సంఘబాధ్యులు మస్తాన్, మధు తదితరులు పాల్గొన్నారు

## నిత్య అన్నదానాన్ని తనిఖీ చేసిన ఈఓ

కాణిపాకం,ఫిబ్రవరి 13ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో భక్తులకు అందజేస్తున్న నిత్య అన్నదానాన్ని ఆలయ ఈఓ పెంచల కిషోర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యతను పరిశీలించారు. భక్తులతో కలసి సహబంతి భోజనం చేస్తు భక్తులకు నాణ్యమైన భోజనం అందుతుందా అని ఆరాతీశారు. అనంతరం అన్నదాన సిబ్బందితో మాట్లాడుతూ భక్తుల పట్ల అలసత్వం చూపకుండా నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వాసు,సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవ గోడపత్రికల ఆవిష్కరణ

**తిరుపతి,ప్రభాతవార్త ఫిబ్రవరి13:**



ఏకవీరసేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామిజీ ఆధ్వర్యంలో తిరుచనూరు కొత్రమంగళం రోడ్డు స్వర్ణముఖినది తీరాన అత్యంత వైభవంగా మహాశివరాత్రి పర్వదినాన్ని గరువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేలమ్మ ఆలయం వద్ద మహోత్సవ వేడుకల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి సుబ్రయణ్యం రెడ్డి, కళ్యాణి, విద్వాన్ కస్పాపద్మనాభన్, వినాయక సాగర్ సంకల్ప వరసిద్ధి వినాయక స్వామి ధర్మకర్త చెంగారెడ్డి, అర్చకులు సురేష్, ప్రముఖ గాయకులు గురుస్వామి, సాయికృష్ణ, ప్రవీణ్, సందీప్ పాల్గొన్నారు.

## ఈ ఫైలింగ్ ప్రక్రియపై అవగాహన సదస్సు

**తిరుపతి విద్య, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



పద్మావతి మహిళ వర్సిటీ సావేరీ సెమినార్ హాల్ వేదికగా పేటెంట్ అప్లికేషన్ డ్రాఫ్టింగ్ అండ్ ఫైలింగ్ విధానాలపై జరుగుతున్న జాతీయ సదస్సు నాల్గొవరోజు పలు అంశాలపై అధ్యాపకులకు, ఆవిష్కర్తలకు,పారిశ్రామిక వేత్తలకు అవగాహన కల్పించారు. ఆర్గనైజర్ ప్రొఫెసర్ డీఎమ్ మమత సదస్సు నుద్దేశించి మాట్లాడుతూ గత నాలుగురోజులుగా దేశావ్యాప్తంగా గుర్తింపు పొందిన నిపుణులు పేటెంట్ హక్కుల పరిరక్షణపై విలువైన సలహాలు,సూచనలు అందించారని, నూతన ఆవిష్కర్తలకు, భావిభారత పరిశోధకులకు ఎంతో ఉపయోకరమని తెలిపారు. ప్రధానంగా ఆవిష్కరణల పేటెంట్ హక్కులలో భాగమైన ఈఫైలింగ్ విధానం, పేటెంట్ శోధన సాధనాలపై మెలుకువలు, సూచనలపై శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖకు చెందిన నోవెల్ పేటెంట్ సర్వీస్ మేనేజర్ ఎస్వీఎన్ రాజు, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీస్వామి, హైదరాబాదుకు చెందిన ప్రముఖ న్యాయవాది విజయ్‌కుమార్, అధ్యాపకులు, పరిశోధకులు,ఔత్సాహికులు పాల్గొన్నారు.

## మేఘాలయ ప్రభుత్వం చే క్రియా విశ్వవిద్యాలయం ఒప్పందం

**తిరుపతి విద్య, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** డేటా వ్యవస్థలను మెరుగుపరచడానికి, ఆవిష్కరణలను పెంపొందించడానికి, విధాన అమలును, ప్రోత్సహించడంలో భాగంగా అవగాహన ఒప్పందంపై క్రియా విశ్వ విద్యాలయం మేఘాలయ ప్రభుత్వంచే అవగాహన ఒప్పంద కుదుర్చుకున్నట్లు ఆ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిర్మలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇందులో భాగంగా తమ విశ్వవిద్యాలయంలో సినర్జీ 2025 నిర్వహించామన్నారు. "అభివృద్ధిలో అత్యంత ముఖ్యమైన కొన్ని సమస్యలను లోతుగా చర్చించడానికి, విమర్శ నాత్మకంగా విశ్లేషించడానికి, పరిష్కారాలు, కార్యాచరణపై దృష్టి పెట్టడానికి సినర్జీ ఒక ప్రత్యేకమైన వేదిక అని పేర్కొన్నారు. సమర్థవంతమైన విధాన అమలు కొరకు మేఘాలయ ప్రభుత్వం, ఐఎఫ్ఎంఆర్ అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఏజి, పి ప్రథమ్‌లో థింక్ గ్యాస్ విలీనం

**తిరుపతి విద్య, ఫిబ్రవరి 13 ప్రభాత వార్త :** ప్రముఖ గ్యాస్ ఆధారిత సంస్థ ఏజి పి.ప్రథమ్ సంస్థ, థింక్ గ్యాస్ తమ విలీన బ్రాండ్ సంస్థను ప్రకటించడానికి వేదికగా ఇండియా ఎనర్జీ వీక్ 2025ను తీసుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు చైర్‌పర్సన్ డాక్టర్ అనిల్ కుమార్ జైన్, థింక్ గ్యాస్ చైర్మన్ అమితవ సేన్‌గుప్తా, థింక్ గ్యాస్ ఎండి, సీఈఓ అభిలేష్ గుప్తా, ఎ.రమణ కుమార్, సభ్యులు పి ఎన్ జి ఆర్ బి తకేషి షినోహర సాన్, ఎండి, ఒసాకా గ్యాస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సమక్షంలో విలీన బ్రాండ్ కొత్త రూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ జైన్ మాట్లాడుతూ భారతదేశ వృద్ధికి తోడ్పడుతూనే, పర్యావరణ అనుకూల అభివృద్ధిని నడిపించే ఇంధన పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి, కొత్త బ్రాండ్‌తో వేగవంతమైన వృద్ధికి మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము అని అన్నారు. అమితవ సేన్‌గుప్తా మాట్లాడుతూ,ఏజి అండ్ పి.ప్రథమ్ సంస్థ, థింక్ గ్యాస్ వ్యూహాత్మక బ్రాండ్ విలీనం మా సంయుక్త బ్రాండ్‌ను ప్రధాన పోటీ లోకి తీసుకువెళుతుంది. దేశంలోని అతిపెద్ద సహజ వాయువు నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని అభివృద్ధి చేయడం, స్థాపించడం మా లక్ష్యం"అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసంత ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు మనసుల ప్రతిరూపమే 'ప్రేమ'

-నేడు ప్రేమికుల దినోత్సవం




తొట్టంబేడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఇద్దరు మనసుల ప్రతిరూపమే అందమైన ప్రేమ. ప్రేమికుల రోజు లేదా సెయింట్‌వాలైంటైన్స్‌డే అనేది ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా అనేకమంది జరుపుకునే ప్రేమికుల దినోత్సవం. నేడు ప్రేమికుల దినోత్సవం.ప్రేమికులు ఎక్కడ ఉన్నా, వారిద్దరు ఒకటిగా ఉండి ఈరోజంతా సరదాగా ఉండడంతో పాటు వారి మదిలోని భావాలను పంచుకుంటారు. అయితే ఇద్దరి హృదయాల మధ్య ప్రేమను వ్యక్తం చేసేందుకు నేడు ప్రేమికులు ఎంతో ఉత్సాహపడుతారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 14 వచ్చిందంటే 'నీకు నేను..నాకు నువ్వు..అంటూ' ఎంతో సంబరపడుతూ ప్రేమికులు పండుగరోజులా జరుపుకుంటారు. ఇంతకీ ఈరోజు ప్రత్యేకత ఏంటంటే ప్రియురాలి మదినిదోచే బహుమతి ఇవ్వాలని ఉవ్విళ్లూరే తరుణం. క్రీ.శ.270 సంవత్సరంలో ప్రేమకోసం ప్రాణాలను త్యాగం చేసిన వాలెంటైన్ అనే ప్రేమికుడి స్మృత్యర్థం జరుపుకునే సంబరమే ఈప్రేమికులరోజు. నేడు ప్రేమికులందరు ఎక్కువగా ఎరుపురంగు ఉన్న గ్రీటింగ్‌కార్డులు, బహుమతులు ఇవ్వడం జరుగుతోంది. వాలెంటైన్ ఉరిశిక్షకు గురైనపుడు అతను తన రక్తంతో జైలులోఉన్న జైలర్ కూతురికి 'వాలెంటైన్‌ను గుర్తించుకో' అని గోడపై తన రక్తంతో రాసి మరణిస్తాడు. అందుకే ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. అమ్మాయి..అబ్బాయిల మధ్య ఉండేది మాత్రమే ప్రేమ అని అనుకుంటున్నారు. ప్రేమ అనేది ఒక పవిత్రమైనబంధం. ప్రేమించడం తప్పుకాదు..ప్రేమించి పెళ్లిచేసుకోకపోవడం తప్పు..ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగు చిత్రాల్లో ప్రేమకు ఎక్కువ ప్రాధన్యాత ఇచ్చారని చెప్పవచ్చును. ఇక నేటి పరిస్థితుల్లో ప్రేమను గురించి చెప్పాలంటే మహిళలను మానసికంగా వేధించి ప్రేమించమనడం పరిపాటిగా మారింది. అంతేకాకుండా ప్రేమించకపోతే వారిపై యాసిడ్‌దాడులు చేయడం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని వారికి ఉరిశిక్ష విధించాలని మహిళాలోకం గొంతెత్తి అరుస్తున్నా చట్టం తనపనితాను చేసుకుంటూ పోతుందంటూ చర్యలు చేపడుతున్నారు. ప్రేమ అనే రెండక్షరాలు ఎంత బలీయమైనవంటే దాని విలువ ప్రేమించిన వారికే తెలుస్తుంది అంటారు. ఈరెండక్షరాల ప్రేమ యువతరాన్ని కొత్తలోకంలోకి తీసుకువెళ్తుంది. అదే జీవితం అంటూ వారిని కిక్కెక్కిస్తోంది. ఇది శతాబ్దాలుగా వినిపిస్తున్నా ప్రతి ఒక్కరికి అనుభవమవుతూ ఒక్కో కొత్త అర్థాన్ని చెప్పే..అంతుచిక్కని హృదయసవ్వండి..పేద, ధనిక అనే తారతమ్యం లేదంటూ కులం, మతం, దేశం, ప్రాంతం ఏవి, ఇవేవీ అడ్డురావంటూ..ప్రేమ పొందని జీవితం ఎందుకంటూ ప్రేమ నేడు ప్రపంచాన్ని శాసిస్తోంది. ప్రేమ అనేది ఏభాషలో ఏమయినా హృదయభాష మాత్రం ఒక్కటే. అది పొందిన హృదయాలు ధన్యమే..అంటూ విశ్వవ్యాప్తంగా చేస్తోంది. ప్రేమ గురించి ఎవ్వరు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. నిత్యనూతనంగా స్పందించే హృదయం ఉండాలికానీ ప్రేమతత్వం అజరామరం. ప్రేమలోనే నిజమైన ఆకర్షణ ఉంటుంది. ఆకర్షణలేని జీవి, జీవితం లేదంటే అతిశయోక్తికాదు. ఉప్పెనలా లేచే కెరటాలు తీరం తాకడానికి ఉబలాటపడతాయి. ఆకర్షణీయమైన పుష్పంలోని మకరందం తుమ్మెదను ఆకర్షింపజేస్తుంది. పాశ్చాత్య ధోరణి పుణ్యమా అని వచ్చిన వాలెంటైన్స్ డే అంటే మాత్రం యువతరంలో అదో క్రేజ్..యువతీ యువకులు తమ ప్రేమను వెలిబుచ్చేందుకు బహుమతులు, గ్రీటింగ్‌లు ఇవ్వడం పరిపాటిగా మారుతోంది. ఫేస్‌బుక్‌లు, ట్విట్టర్లు, గూగుల్‌ప్లస్‌లు ఇలా సామాజిక వెబ్‌సైట్‌లు ఎన్ని వచ్చినా ఓగులాబి పువ్వును ప్రియురాలికి ఇవ్వడంలో ఉ న్న ఆనందమే వేరు.

## రుణాలకు ఈనెల 15వతేదీ వరకు అవకాశం

**తొట్టంబేడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** బిసి కార్పొరేషన్‌కు సంబందించిన సబ్సిడీ లోన్ల నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం ఈనెల 15వ తేదీ వరకు గడువు పొడిగించారని సంబందిత అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొట్టంబేడు మండల అభివృద్ధి అధికారి పి.సురేంద్రనాథ్ మండల ప్రజలను కోరారు.

## పిడిఎస్‌యు విలీన సభను జయప్రదం చేయండి



తొట్టంబేడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పిడిఎస్‌యు విలీన సభను జయప్రదం చేయాలని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి డివిజన్ నాయకుడు మణి ఆధ్వర్యంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974 అక్టోబర్ 12న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు తన 50ఏళ్ళ అర్ధశతాబ్ద ఉత్సవాలను ఘనంగా జరుకుంది. 2013లో రెండుగా చీలిన పిడిఎస్‌యు ప్రస్తుతం రెండు కార్యవర్గాలు నెల్లూరు నగరంలో ఈనెల నేడు విలీన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విలీన సభలో మేధావులు విద్యార్థులు, యువత ప్రజాస్వామ్య వాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మణి, ప్రశాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠువ్యాధిపై అవగాహన ర్యాలీ



**తొట్టంబేడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** కుష్ఠువ్యాధిపై పట్టణంలోని పలు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని భాస్కరపేట, బాబుఅగ్రహారం మున్సిపల్ ఉన్నతపాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో కుష్ఠువ్యాధిపై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. వైద్యసిబ్బంది మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు మరియు కనురెప్పలు వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం చేతివేళ్ళు, కాలివేళ్ళు, తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.జోబు, భాస్కరపేట యుపిహెచ్‌సి వి.రేవతి, సాలిపేట యుపిహెచ్‌సి ఎ.సుజాత, ఎఎన్ఎంలు కాంచన, పి.ధనలక్ష్మి, షాకీరా, మునిలక్ష్మి, రాణి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రికల్చరల్ కళాశాలకు మళ్లీ బాంబు బెదిరింపు



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాలలో హ్యూమన్ ఐఈడీ బాంబు పెట్టామంటూ ఆగంతుకుల నుంచి గురువారం ఉదయం కళాశాల అధికారులకు ఈమెయిల్ రావడంతో ఒక్క సారిగా విద్యార్థులు, అధ్యాపకులు ఉలిక్కిపడ్డారు. వెంటనే కళాశాల అధికారులు తిరుపతి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. గతంలో పలు మార్లు కళాశాలకు బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తమై ఫేక్ సమాచారంగా తేల్చారు. అదే రీతిలో మరో మారు కేరళ రాష్ట్రం నుంచి కళాశాలకు మెయిల్ అందినట్లు కళాశాల అధికారులు పోలీసులకు తెలియజేశారు.అప్రమత్తమైన పోలీసులు కళాశాలలోని అన్ని విభాగాలను బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్లతో జల్లెడపట్టారు. తనిఖీలలో ఎంటువంటి బాంబు ఆనవాళ్లు లేవని పోలీసులు నిర్ధారణకు వచ్చారు.దీంతో విద్యార్థులు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. రూరల్ సీఐ చినగోవిందు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. తరచూ అగ్రి కల్చరల్ కళాశాలకు బాంబు బెదిరింపు కాల్స్ రావడంపై పోలీసులు ప్రత్యేక విచారణ చేపట్టి ఆగంతుకులను అరెస్ట్ చేయాలని విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు.

## జ్ఞాన సంపద భావిభారతానికి అందాలి

తిరుపతి విద్య, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



భారతీయ భాషలలోని జ్ఞాన సంపదను భావిభారతానికి అందించాలంటే మేధోసంపత్తిగల పుస్తక రచనలు జరగాలని కేంద్రీయ సంస్కృత వర్సిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సూర్యప్రసాద్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్, భారతీయ భాషా సమితి, కేంద్రీయ సంస్కృత వర్సిటీ, తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎస్ఈ వేదికగా రెండు రోజుల పాటు జరిగే భారతీయ భాషలలో పుస్తక రచయితలకు సంబంధించి వర్క్షాపును గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉన్నత విద్యకు సంబంధించిన పుస్తక రచనలు, అనుసరించాల్సి నిబంధలు, పుస్తకరచనలో ఆకర్షనీయత వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ సంస్కృత వర్సిటీ వసీ ప్రొఫెసర్ శ్రీనివాస వర్కేడి, ప్రొఫెసర్ చాంద్కారణ్, ప్రొఫెసర్ కొంపెల్ల రామసూర్యనారాయణ, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ దక్షిణామూర్తి శర్మ, అకడమిక్ డీన్ రజనీకాంత శుక్లా, సచ్చిదానందమూర్తి, శేఖర్ రెడ్డి, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలనుండి 50 పైగా పుస్తకరచయితలు పాల్గొన్నారు

## ఫ్లెమింగో ఫెస్టివల్ ఆల్బమ్ బుక్‌ను విడుదల చేసిన సీఎం

తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్లెమింగో ఫెస్టివల్-2025ను నిర్వహించి విజయవంతం చేసిన పర్యాటక శాఖను, అధికార యంత్రాంగాన్ని సీఎం అభినందించారని కలెక్టర్, జిల్లా పర్యాటక కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం పర్యాటక రంగంపై వెలగపూడి సచివాలయం మొదటి అంతస్తులో సమీక్షించిన సీఎం తిరుపతి జిల్లా సూళ్ళూరు పేటలో అట్టహాసంగా ఘనంగా నిర్వహించిన ఫ్లెమింగో పెస్టివల్ ఆల్బమ్ పుస్తకాన్ని విడుదల చేశారు. పుస్తకం అద్భుతంగా రూపొందించారని మంత్రి కందుల దుర్గేష్, అధికార బృందాన్ని సీఎం అభినందించారు. జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

## రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రేణిగుంట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

రాస్ ఆధ్వర్యంలో అన్నమాచార్య ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సు తిరుపతి వారి సహకారం, సౌజన్యంతో ఇనిస్టిట్యూట్ ఆవరణంలో రుయా ఆస్పత్రి వారికి మేఘా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమాచార్య ఇనిస్టిట్యూట్‌ల అధినేత డాక్టర్ సి.రామచంద్రారెడ్డి విచ్చేసి ఆరంభించి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి ప్రాణాలను కాపాడేందుకు మా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తమ వంతు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ నాదమునిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాణదాతలుగా మారి రక్తాన్ని అందించినందులకు గర్వంగా ఉందన్నారు. ఈ శిబిరంలో మొత్తం 182 మంది రక్తదానం చేయడం జరిగింది. కళాశాల ఏవో నిరంజన్‌రెడ్డి, కేశవులు, నరసింహులు, రుయా ఆస్పత్రి బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి డాక్టర్ హరిత వారి బృందం, రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ట్రస్టీలు సుబ్బరత్నమ్మ, మస్తానమ్మ, నిత్యసుధ, సిబ్బంది, రాస్ బాలాజీ బాలవికాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్‌రెడ్డి, సిబ్బంది, రాస్ కె.వికె ఇన్‌చార్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

పాకాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న రేఖకు అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆచార్య జీవన్ కుమార్ పర్యవేక్షణలో అల్ట్రాసోనిక్ వెలాసిటీస్ అండ్ రిలేటెడ్ పారామీటర్స్ ఇన్ సమ్ ఎడిబుల్ ఆయిల్స్ యాస్ ఏ ఫంక్షన్ ఆఫ్ ఫ్రీక్వెన్సీ అండ్ టెంపరేచర్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా అధ్యాపకురాలు రేఖాను పాకాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మొహిద్దిన్ భాష, అధ్యాపకులు అభినందించారు.

## అంగన్వాడి కార్యకర్తలకి శిక్షణ కార్యక్రమం



పాకాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

పాకాల మండలం దామల చెరువు జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటిరోజు ఈ కార్యక్రమ పరిచయం, బాల్య సంరక్షణ, విద్య యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కలిగించారు.పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు పోషకాహార ప్రాముఖ్యతపై వివరించడం జరిగింది. డాక్టర్ వినీత్ గ్రోత్ మానిటరింగ్ ప్రోగ్రాం పై అంగన్వాడి సిబ్బందికి అవగాహన కలిగించారు.

## ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు తయారు చేసిన వ్యక్తి అరెస్టు!



వెదురుకుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు తయారు చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య గురువారం తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ... మండలంలోని ఆళ్ళమడుగు రెవెన్యూ పరిధిలోగల దిగువ పల్లాలకు చెందిన నారాయణ రెడ్డి పంచాయితీ కార్యదర్శి మరియు విఆర్‌వో సంతకాలతో సీల్ తయారు చేసి సర్వే నంబర్ 165లో 280 చదరపు గజాల స్థలాన్నికి ఫోర్జరీ పత్రాలు తయారు చేసినట్లు తెలిపారు. తన పేరు మీద సదరు స్థలంకు అనుభవం, హక్కుదారు పత్రాన్ని తయారు చేసుకుని కార్వేటినగరం సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో తన భార్య పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించిన్నట్లు చెప్పారు. సంఘటన పై ఆళ్ళమడుగు విఆర్‌వో హేమాద్రిరెడ్డి ఫోర్జరీ సంతకాలతో పత్రాలు తయారు చేశారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు. ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన్నట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు.

## తుఫాన్‌సెంటర్‌లో న్యాయవారోత్సవాలు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని తుఫాన్ సెంటర్‌లో గురువారం న్యాయవారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.జిల్లా జడ్జి ఆదేశాలతో మారుమూల గిరిజన ప్రాంతమైన తుఫాన్ సెంటర్‌లో పరిస్తితి అధ్యయనం చేసారు. అంతేకాక అక్కడి ప్రజల్ని న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించటం జరిగింది.అలాగే ఈ సెంటర్‌లో ఓ వికలాంగుడైన బాబుని గుర్తించి, ఆ బాబు పుట్టిన రెండవ రోజు నుంచి జ్వరం రావటం ఫిట్స్ రావటంతో మెదడు పని చేయటం లేదని ఆ బాబు తల్లి వివరించారు. అయితే తాము పేదరికంలో ఉన్నామని వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేదన్నారు.అయితే ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ కూడా అందటం లేదన్నారు.ఈ సమాచారాలను కమిటి స్థానిక జడ్జికి జిల్లా జడ్జికి నివేదిక ఇవ్వనున్నట్లు కమిటికి చెందిన సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో న్యాయవాదులు గుమ్మళ్ళ రాజేశ్వరరావు గరికపాటి రమేష్‌బాబు, శ్రీరామ్ కోర్టు సిబ్బంది ఆశావర్కర్లు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కడపజిల్లా నాయకులకు శివరాత్రి ఆహ్వానం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కడపజిల్లాకు చెందిన నాయకులను శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆహ్వానించారు. ఇప్పటికే 20 మంది మంత్రులు ఎంపిలను ఆహ్వానించారు. ఈ ఏడాది శివరాత్రిలో సినీ నటుల సంబరాలు ఉంటాయని సుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని ప్రభావాన్ని దేశ నలుదెశలా వ్యాపింపజేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గురువారం హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి, ఆళ్ళగడ్డ శాసనసభ్యులు భూమా అభిలప్రియలను ఆహ్వానించారు.

## జగన్‌ను కలసి సిరాజ్



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తికి చెందిన మైనారిటి నాయకుడు షేక్ సిరాజ్‌బాషా గురువారం తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి వైయస్‌ఆర్‌పార్టీ అధ్యక్షులు వైయస్ రాజశేఖర్‌రెడ్డిని కలసి సత్కరించారు. జగన్‌మోహన్ రెడ్డి సిరాజ్‌ను ఆశీర్వదిస్తూ త్వరలోనే తమ ప్రభుత్వం అధికారానికి వస్తుందని అప్పుడు మైనారిటిలకు తగిన ప్రధాన్యత ఉంటుందన్నారు. పార్టీ కోసం పాటు పడుతున్న వారికి తనతో కలసి నడవటానికి సిద్ధంగా ఉన్న వారిని గుర్తుపెట్టుకుంటామని వివరించారు. వైకాపా పాలనలో సిరాజ్‌కు తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మెన్ పదవితో పాటు రాష్ట్ర వైయస్‌ఆర్ పార్టీ మైనారిటి సెల్ ప్రధాన కార్యదర్శిగా పదవులుఅందించారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో గ్రామాల్లో క్యాన్సర్ పరీక్షలు

తొట్టంబేడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



స్విమ్స్ ఆధ్వర్యంలో తొట్టంబేడు పిహెచ్‌సి పరిధిలోని ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను మండలంలోని పొయ్య, రౌతుసూరమాల గ్రామాల్లో నిర్వహించారు. మొత్తం 9 విలేజ్ హెల్త్‌సెంటర్లు ఉండగా స్విమ్స్ ఆధ్వర్యంలో పొయ్య సచివాలయం, రౌతుసూరమాలలోని సచివాలయంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. స్విమ్స్ సిబ్బంది కాన్సర్ వ్యాధిపై చిత్రపటాల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. బిపి,షుగర్ పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. తొట్టంబేడు పిహెచ్‌సి పరిధిలో నేడు పెద్దకన్నలి, బసవయ్యపాళెం, 17న సాంబయ్యపాళెం, తొట్టంబేడు-2, 18న శివనాధపాళెం, చిట్టత్తూరు, 20న కంచనపల్లి గ్రామాల్లో పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో తొట్టంబేడు వైద్యాదికారిణి డాక్టర్ లహరిణి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్యభాను, డాక్టర్ హరిత, మండల పార్టీ సీనియర్ నాయకులు వాసుదేవనాయుడు, ఎంపిపి నిర్మల, సర్పంచ్ సక్కుబాయమ్మ, మాధవి, పావనిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మురళీ, మణి, జ్ఞానప్రకాష్ స్థానిక నాయకులు ప్రసాద్‌నాయుడు పిహెచ్ఎన్ సంపూర్ణ, సూపర్‌వైజర్లు ధనమ్మ, నాగేంద్రబాబు, ఎంఎల్‌హెచ్‌పిలు శిరీష, పద్మావతి, ఎఎన్ఎంలు బుజ్జమ్మ, నాగరాజమ్మ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## సమిష్టిగా మండలాన్ని అభివృద్ధి చేసుకుంటాం : ఎమ్మెల్యే పిలుపు



***పిచ్చాటూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*** అందరూ కలసి పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపునిచ్చారు. గురువారం పిచ్చాటూరు ఎంపీడీవో కార్యాలయంలో మండల ఆసాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రేఖ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ఈ మండలం గతంలో సమితీగా ఉండేదని, ఇక్కడ అధ్యక్షులుగా పని చేసిన ఐదు మంది ప్రజా ప్రతినిధులు రాష్ట్ర స్థాయిలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా ఎదిగారన్నారు. అంతటి ప్రాధాన్యత ఉన్న మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని కోరారు. ఇప్పటికే అరణియార్ ప్రాజెక్టులో గత ఆరేళ్లుగా ప్రతిఏటా సుమారు 10 లక్షలు చొప్పున చేప పిల్లలు నా చేతులు మీదుగా వదలడం, తద్వారా మత్స్య కార్మికుల అభ్యున్నతికి కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. అరణియార్ ఆధునికీకరణకు రూ.35 కోట్లు జైకా పనులు నత్తనడకన జరగడంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరితగతిన పనులు చేపట్టాలని కోరామన్నారు. అలాగే అరణియార్ పర్యాటక అభివృద్ధి పనులు కోసం తుడా నిధులు రూ.1.85 కోట్లు మంజూరు చేసి పనులు జరుగుతోందన్నారు. రేషన్‌కార్డు, ఇంటి పట్టా లేని వారు, ఇళ్లు లేని లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేసే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కడ శాంతి భద్రతలు సమస్య తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో ఎంపీపీ రేఖ, ఎంపీడీవో మహ్మద్ రఫీ, తహసీల్దార్ జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాలీశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే

పిచ్చాటూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



పిచ్చాటూరు మండలం రామగిరిలోని శ్రీ వాలీశ్వర స్వామిని ఎమ్మెల్యే ఆదిమూలం గురువారం ఉదయం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు దర్శనభాగ్యం కల్పించారు. ఎమ్మెల్యేకు గ్రామ పెద్దలు, ఈవో ఆలయ మర్యాదలు చేయగా, అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఈవో లతతో కలసి ఎమ్మెల్యే మహా శివరాత్రి బ్రహ్మోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు సుమాంజలి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్దురాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని : ఎంఈవో

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



నూతన విద్యా విధానంలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పుత్తూరు మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలకి "పోషణ భి పడాయి భి" శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యాశాఖ సహకారంతో మండలంలోని జడ్పీ హైస్కూలు, గేటు పుత్తూరులోని జడ్పీ హైస్కూలులో రెండు బ్యాచ్‌లుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుమలరాజు పాల్గొని లాంఛనంగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంగన్‌వాడీ సామర్థ్యాలను పెంపొందించి పిల్లలకు మంచి నాణ్యమైన ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని అంగన్‌వాడీకేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన నైపుణ్యంతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 సుబ్రహ్మణ్యం, బాలికల హైస్కూలు హెచ్ఎం భువనేశ్వరి, గేటు పుత్తూరు జడ్పీ హైస్కూలు హెచ్ఎం వేములు, సూపర్‌వైజర్లు గీతాంజలి, అనిత, సంధ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో దరఖాస్తులు ఆహ్వానం

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పుత్తూరు మండలం గోపాలకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 5 తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశంకు బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు మార్చి 3వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర సమాచారం కొరకు హెచ్‌టీటీపీఎస్// ఏపీబీఆర్‌ఏగ్ ఈఈటీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్లను సందర్శించాలని కోరారు. వివరాలకు గురుకుల పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

## ఆధార్‌కార్డు కొరకు ఆధార్ సెంటర్లు ఏర్పాటు

కేవీబీపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

0 నుంచి 6 సంవత్సరాల వయసు కలిగిన చిన్నారులకు ఆధార్‌కార్డు కొరకు శుక్రవారం మండల కేంద్రమైన కేవీబీ పురం సచివాలయంలో ఆధార్ కార్డు కొరకు ఆరు సంవత్సరాల చిన్నారులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రాధారాణి గురువారం తెలిపారు. ఈ అవకాశం మండలంలోని గ్రామస్తులు సద్వినియోగం చేసుకుని ఎవరైనా మీ కుటుంబంలో వారి వారి ఇళ్ళలో ఆరు సంవత్సరాల చిన్నారులు మిగిలిపోయి ఉంటే ఆధార్‌కార్డు నమోదు చేసుకోవాలని తెలిపారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఒక్కరోజు మాత్రమేనని ఆమె తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్లు వచ్చే మార్గంలో ట్రెంచ్ కొట్టిన అధికారులు

నగరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



ఇసుక విచ్చలవిడిగా తరలించే కారణంగాపలు సమస్యలు ఉత్పన్నం కావడంతో సత్రవాడ, వినాయకపురం గ్రామస్తులు ధర్నా, రాస్తారోకో చేయడంతో అధికారులు రవాణాకు అడ్డు కట్ట వేసేందుకు పూనుకు న్నారు. గురువారం సమస్యకు కారణమైన ప్రాంతాలను రెవెన్యూ సిబ్బందితో పాటు పరిశీలించిన తహసీల్దార్ రవికుమార్ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు పథక రచన చేశారు. కుశస్థలీనది నుంచి ఇసుక రవాణాకు అనువుగా ఉన్న సత్రవాడ, కేవీపీఆర్ పేట, ఏకాంబరకుప్పం ప్రాంతాల్లోని మార్గాల్లో జేసీబీ ద్వారా దారుల్లో ట్రెంచ్ కొట్టి ట్రాక్టర్లు ప్రయాణించలేని విధంగా పెద్ద గోతులు తీసేశారు. మరో మార్గం ఏదైనా సిద్ధం చేసుకుని ఇసుక తరలింపుకు ప్రయత్నిస్తే తమకు సమాచారం అందించాలని వీఆర్‌వోకు, సచివాలయ సిబ్బందికి, గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ మేఘవర్ణం, వీఆర్‌వోలు జయశంకర్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## సామర్థ్యాలను పెంపొందించుకోవాలి: తహశీల్దార్



**రామచంద్రాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ వర్కర్లు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని తహశీల్దార్ వెంకటరమణ సూచించారు. గురువారం కమ్మకండ్రిగ చేకూరి నాగమ్మ ఎర్రమ నాయుడు జడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ వర్కర్లకు పోషణ బి, పడాయి బి అనే అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈసిసిఈ పాఠ్యాంశాలు, బోధనా విధానాలపై ప్రాథమిక అవగాహన కలిగివుండాలన్నారు. చిన్నపిల్లలకు యాక్టివిటీ బేస్ట్ విద్యను అందించాలని అన్నారు. వివిధ రకాలైన భౌతిక, సామాజిక, బావోద్వేగ, సాంస్కృతిక, కళాత్మక అభివృద్ధి గురించి వివరించారు. ఈ ఎంఈఓ జయవేలు, హెచ్ఎం రాజశేఖర్, సూపర్‌వైజర్లు జి.పావని, వి.రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి రోజా

విజయపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

నియోజకవర్గంలో మాజీ మంత్రి రోజా గురువారం పలు కుటుంబాలను పరామర్శించారు. విజయపురం మండలంలో కోసలనగరంలో ఇటీవల మృతి చెందిన మునిబాషా కుటుంబాన్ని సుబ్బరామ రాజు కుటుంబాన్ని, మహారాజపురంలో అనారోగ్యంతో ఉన్న పరందామ యాదవ్‌ను పరామర్శించారు. నిండ్ర మండలంలోని ఇరుగువాయిలో ఇటీవల వివాహమైన పంచాక్షరి కుటుంబంలో నూతన వధూవరులను, నిండ్రలో చార్లీని బీసీ కాలనీలో అయ్యప్పరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. నగరి రూరల్ మండలం వేలావడిలో రాజేష్‌ను హరిజనవాడలో ఆదిలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో విజయపురం, నిండ్ర, నగరి వైసీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూటీఎఫ్ టెస్టు పేపర్లు వితరణ

విజయపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

మండలంలోని గంగమాంబాపురంలో గురువారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య పదో తరగతి విద్యార్థులకు ఉపయుక్తంగా యూటీఎఫ్ తయారు చేసిన టెస్టు పేపర్లను వితరణగా అందించారు. ఎస్ఆర్‌టీ రూపొందించిన ప్రశ్నల నుంచి తయారు చేసిన పుస్తకాన్ని విద్యార్థులకు అనుగుణంగా ఉంటుందని పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా బాలుడు మృతి!



తడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : తడ మండలం రామాపురం పంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాలెంలో బుధవారం రాత్రి పి.శరణేష్ (13) అనే బాలుడు అనుమానాస్పదంగా మృతిచెందాడు.గురువారం పోలీసులకు అందిన సమాచారం మేరకు, బుధవారం రాత్రి ఇంటి వద్దనున్న బాత్‌రూంలో స్నానం చేయడానికి వెళ్లి సుమారు అర్ధగంట అయినా బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానించి బాత్‌రూం డోర్ పగులగొట్టి తీశారు. శరణేష్ గొంతుకి కట్ బనియన్ ఒక భాగం తగులుకొని రెండవ భాగం బాత్‌రూం గోడకు కొట్టి ఉన్న హ్యాంగర్‌కి తగులుకొని ఒక పక్కకు ఒరిగిపోయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే తమిళనాడులోని ఎలావూరు వద్ద ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి డాక్టర్ పరీక్షించి బాలుడు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు బాలుని తండ్రి ఎం.పళణి తడ పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేశారు. సూళ్లూరుపేట ప్రభుత్వాసుత్రిలో పోస్టుమార్టం చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

## వసతిగృహాలకు ఇన్నాళ్లకు మోక్షం



కోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : విరిగిన కిటికీలు.. పగిలిపోయిన తలుపులు.. పనిచేయని విద్యుద్దీపాలు, అధ్వాన్న మరుగుదొడ్లు, అడుగుపెట్టలేని ఆవరణలు.. రాత్రయితే దోమల జాతర.. పగటివేళ చెమటతో చిక్కులు.. రోజూ తాగునీటి అవస్థలు.. ఇవీ జిల్లాలోని బిసి, ఎస్సీ వసతిగృహాల్లో విద్యార్థులకు ఎదురవుతున్న కష్టాలు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహణను గాలికి వదిలేయడంతో భవనాలన్నీ మరమ్మతులకు గురయ్యాయి. మౌలిక వసతులు కూడా దూరమయ్యాయి. దీంతో అష్టకష్టాలు పడ్డారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలను బాగు చేయాలని అడుగులేసింది. నిధులు విడుదల చేసింది. ఇప్పటికే మండలంలోని వసతిగృహాల సమస్యలపై ఎంపిడిఓ, అసిస్టెంట్ ఇంజినీర్లు అంచనాలతో ప్రభుత్వానికి పంపారు.

## ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు కల్పించాలి : దువ్వూరు

కోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : దేశానికి అన్నంపెట్టే రైతన్న శ్రమను దళారులు దోచుకుంటున్నారని, ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని కోట మండలం పుచ్చలపల్లి జలసంఘం మాజీ అధ్యక్షుడు దువ్వూరు వెంకటరమణారెడ్డి కోరారు. ఆయన గురువారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే నెలలో పుట్టి ధాన్యాన్ని రూ.24 వేలు మద్దతు ధర కల్పించారని చెప్పారు. ప్రస్తుతం రైతులు అప్పులు చేసి పండించిన ధాన్యం పుట్టి రూ.16 వేలు, రూ.17 వేలకు దళారులు కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ధాన్యాన్ని గత ప్రభుత్వం మాదిరిగానే పుట్టి రూ.24 వేలకు కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

## అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పోష్టికాహారం



బాలాయపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : చిన్నారులు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఈఓ బీరం ప్రదీప్ కుమార్ తెలిపారు. మండలంలోని వెంగమాంబాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషక ఆహారంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ, హెచ్‌ఎం కె.సుమతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్యకరమైన పోషకాహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి సూపర్వైజర్ కల్పలత మాట్లాడుతూ పిల్లల ఆకాంక్షలు అర్థం చేసుకోవడం, అభివృద్ధి రంగాల పరిచయం, బోధన అభ్యాసాలు, సామగ్రి, దినచర్య, పోషకాహారాలపై చర్చ ఉంటుందని తెలిపారు. సూపర్వైజర్ పోలమ్మ శిక్షణ ఇస్తూ ప్రదర్శన, కార్యాచరణ, ఆరోగ్యకరమైన, స్థూలసూక్ష్మ పోషకాల లోపం, రుగ్మతలపై చర్చ, కౌన్సిలింగ్, సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, సంరక్షణపై సమూహ చర్చ, పిల్లల అభ్యాసం, సాంకేతిక పద్ధతిలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బీరం ప్రదీప్ కుమార్, హెచ్‌ఎం కె.సుమతి, అంగన్వాడి సూపర్వైజర్లు కల్పలత, పోలమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ ప్రైమరీ స్కూల్స్‌కు ప్రతిపాదనలు : ఎంఈఓ



బాలాయపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : వెంగమాంబాపురం, అంబలపూడి, బాలాయపల్లి, కడగుంట, జయంపు, మన్నూరు న్యూకాలనీ, కోటంబేడు, పిగిలాం, నిడిగల్లు హెచ్ డబ్ల్యు, సంగవరం, ఊట్లపల్లి ఎస్టి కాలనీ పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఎం ఈ ఓ బీరం ప్రదీప్ కుమార్ అన్నారు. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో 11 పాఠశాలలు ఎంపిక చేసి తిరుపతి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రతి తరగతికి ఒక టీచర్ వంతున 5 మంది టీచర్లు ఈ మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో ఉంటారు అని చెప్పారు. పాఠశాలలో 60 మంది విద్యార్థులు ఉండే విధంగా ప్రతిపాదనలు, విద్యార్థులకు ట్రావెలింగ్ అలవెన్స్ ఇస్తామని తెలిపారు. అనుమతులు మంజూరు అయిన వెంటనే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మోడల్ ప్రైమరీ స్కూల్స్ నిర్వహిస్తామన్నారు.

## 'పల్లెపండుగ' అభివృద్ధిపనులు వేగవంతం చేయాలి

కోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : 'పల్లెపండుగ' కార్యక్రమంలో భాగంగా పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం వర్చువల్ విధానంలో ఆయన ఎంపిడిఓలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లెపండుగలో భాగంగా చేపట్టిన గ్రామ అభివృద్ధి పనులను, సిసి రోడ్లను వెంటనే పూర్తి చేయాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ





చిట్టమూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమని చిట్టమూరు మండలం కొత్తగుంటలోని టిఎంఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రహదారి భద్రతపై టిఎంఆర్ విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి, పోలీసులతో కలిసి మండల కేంద్రం చిట్టమూరుకు కూడలి ప్రాంతమైన కొత్తగుంటలో ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, యువకులు ప్రాణాలు రక్షించుకోవాలని నినాదాలు చేశారు. స్థానిక ఎఎస్ఐ నాగేశ్వరరావు, పోలీసు సిబ్బంది విద్యార్థులతో కొత్తగుంట కూడలిలో మానవహారంగా ఏర్పడి హెల్మెట్ వాడకం, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్ కళాశాల డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ రహంతుల్లా, మేనేజర్ ఆశా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలపై విస్తృతంగా అవగాహన : సిడిపిఓ



గూడూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : గర్భిణీలకు బాలింతలకు పోషక విలువలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ సిబ్బందిపై ఉందని సిడిపిఓ షేక్ మెహబూబి సూచించారు. గూడూరు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ ఆహారంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేటి నుండి 15వ తేదీ వరకు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భి పడాయి భి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంగన్వాడి సిబ్బంది బాలింతలకు, గర్భవతులకు అవగాహన పెంపొందించడంతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా పోషక విలువలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాంచన, ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



గూడూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రోహిణి సూచించారు. గూడూరు పట్టణంలోని సాయిబాబా మందిరంలో లక్ష్మి శంకర్ ఆయుర్వేద ఆసుపత్రి 4వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. గూడూరు పట్టణంలోని సాయిబాబా మందిరంలో లక్ష్మి శంకర్ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపులో ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ రోహిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్స ద్వారా అతి తక్కువ సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంది కనుక ప్రజలు ఆయుర్వేద చికిత్స పట్ల చూస్తున్నారని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్ శంకర్ ఎంతో అనుభవం కలిగిన వారిని తాను స్వయంగా తెలుసుకున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకొని మందులను ఉచితంగా అందుకున్నారు.

## 15వ తేదీన ఎమ్మెల్యే ప్రజా దర్బార్ : ఎంపీపీ



వెంకటగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ఈనెల 15వ తేదీ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణచే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ తమ్మిరెడ్డి తనుజారెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యేకే అందజేస్తే పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రమోళిరెడ్డి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ప్రతి రైతుకు గుర్తింపు నెంబర్ : ఏడిఏ



వెంకటగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో సంయుక్తంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకూ ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తుందని ఏడిఏ ఎం.నాగార్జున సాగర్ తెలిపారు. ఆధార్, పట్టాదారు పాస్ బుక్కు, ఫోన్ నెంబర్ వివరాలతో రైతు సేవా కేంద్రంలో రైతు డిజిటల్ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాయితీలు ఇతర పథకాలు రైతు డిజిటల్ గుర్తింపు కార్డు ఉంటేనే వస్తాయని, లేని పక్షంలో ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పోతారని చెప్పారు.రైతు డిజిటల్ గుర్తింపు కార్డు కోసం ఈ నెల 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు

-సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా



బాలాయపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా హెచ్చరించారు. బాలాయపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా దర్బారు, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతి పత్రాలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. భూ సమస్యలు తదితరు వాటిని పరిశీలించి పరిష్కరించాలని కోరారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశాల్లో తహశీసిల్దార్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి : సిడిపివో



వెంకటగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : చిన్నారుల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు టిడిపి వారు శంషాద్ బేగం తెలిపారు. ఉపాధ్యాయ నగర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడు తూ చిన్నారులకు ఆరోగ్యకరమైన పోషకాహా రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఆటపాటలతో నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. పిల్లల ఆకాంక్షలు అర్థం చేసుకోవడం, అభివృద్ధి రంగాల పరిచయం, బోధన అభ్యాసాలు, సామగ్రి, దినచర్య, పోషకాహారాలపై చర్చ ఉంటుందని తెలిపారు. సాంకేతిక మరియు సాధనాలు అంశాలపై మూడు రోజులపాటు డిజిటల్ పద్ధతిలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బాబయ్య, కె వి కె శాస్త్రవేత్త విజయ శ్రీ, జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుల్లో వాణి, సూపర్వైజర్ మహిత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌సిసితో కాలేజీకి కీర్తిప్రతిష్టలు





పుత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : గత నెల 26వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఇద్దరు ఎన్‌సిసి విద్యార్థులను, వారి తల్లితండ్రులను గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సన్మానించారు. కాలేజీలో బిఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న జి.అపున్ పాల్ రాజ్, బిబిఎ మూడో సంవత్సరం చదువుతున్న జి.పవన్ రిపబ్లిక్ దినోత్సవంలో పాల్గొని కవాతు చేయడం కాలేజీకి గర్వకారణమని ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. ఎన్‌సిసి ప్రపంచంలో అతి పెద్ద యూనిఫామ్ కలిగిన సంస్థ అని పేర్కొన్నారు. ఎన్‌సిసి వల్ల దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లితండ్రులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య, ఎన్‌సిసి అధికారి కెప్టెన్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ ఆర్.బి.వాణిశ్రీ, డాక్టర్ ఎ.దేవకి, డాక్టర్ పూజారి వెంకటేశన్, డాక్టర్ హరిబాబు, డాక్టర్ రఘురామన్ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న శ్రీ కాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను, జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్‌ను మర్యాద పూర్వకంగా ఆహ్వానించిన శ్రీ కాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి -ప్రభాతవార్త, తిరుపతి కలెక్టరేట్

## శ్రీకాళహస్తిలో బిజెపి 'కోలా హలం'





శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో గురువారం బిజెపి కార్యకర్తల కోలాహలం చోటు చేసుకుంది. రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసారు. జయరామారావువీధి, సరస్వతి ఆడిటోరియం కాషాయంగా మారింది. భారీ ఎత్తున బిజెపి, కాషాయం జెండాలతో నింపారు. జిల్లా అధ్యక్షులుగా సామంచి శ్రీనివాస్ ఎంపిక తరువాత ఏర్పాటు చేసిన మొదటి సమావేశంలో కార్యకర్తలకు కొత్త ఊపు ఇచ్చేటట్లు సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సమావేశ వేదికపై సామంచిని పూల మాలలతోనూ, దుశ్శాలువలతో ముంచెత్తారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు బిజెపి అభిమానులు తరలి వచ్చారు. ప్రతి కార్యకర్త గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకోవాలన్నారు.నాయకులు మాట్లాడు తూ నేడు కూటమి ప్రభుత్వం చేపడుతున్న సామాజిక కార్యక్రమాలకు సంబంధించి బారీ ఎత్తున ప్రచారం చేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి విస్తృతంగా కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా అందిస్తున్న ఆర్థిక సహాయంతో పాటు వ్యక్తిగత సహాయాలను ప్రజలకు వివరించా లన్నారు. వరుసగా ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి తిరుగులేని శక్తిగా ఎదుగు తుందని రాబోవు రోజుల్లో దేశాభివృద్ధికి బిజెపి పాలనే శరణ్యమని వివరించాల న్నారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడుగా సామంచి శ్రీనివాస్ ఎంపికై శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి మొదటి సారి వచ్చిన సందర్భంగా ఆయనకు కోలా ఆనంద్ సారధ్యంలో ఘన సన్మానం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల్లో కోలా ఆనంద్, మాజీ జిల్లా అక్క్యక్షుడు చంద్రప్ప రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమ, జిల్లా కార్యదర్శి ఎం. సుబ్రమణ్యంరెడ్డి కన్వీనర్లు ఎస్‌వి రమణ,బీడి బాలాజి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ఆర్.హరీష్‌రెడ్డి, వేదం కృష్ణయ్య,పూజారి ప్రేమ్ కుమార్‌రెడ్డి, తిరుమల శెట్టి నరేష్,బగీర్తి వెంకటేష్, గరికపాటి రమేష్ కూనాటి నాగరాజు, సొట్ట సుకుమార్, చిలకా రంగయ్య, కుప్ప ప్రసాద్, ధర్మయ్య యాదవ్, మద్దు వాసుయాదవ్, అమర్‌నాథ్ రామ్మూసింగ్, డిల్లి కుమార్, అబ్దుల్లా, శాద్విక్ తిమ్మిళ్ళిఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షారోపణలో అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ముందడుగు





రేణిగుంట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణలో భాగంగా అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, తిరుపతిలో వృక్షారోపణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గురువారం నాడు కళాశాల ఛైర్మన్ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ నాధమునిరెడ్డి మార్గదర్శకత్వంలో జరిగింది. కళాశాల ప్రాంగణంలో అనేక రకాల చెట్లు నాటడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రం 2వ, 3వ సంవత్సరం విద్యార్థులు సంయుక్తంగా పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటడంతో పాటు వాటి సంరక్షణకు బాధ్యత వహించడానికి ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఛైర్మన్ గంగిరెడ్డి మాట్లాడుతూ వృక్షారోపణతో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని, భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని అందించవచ్చునని వివరించారు. ప్రిన్సిపాల్ నాధమునిరెడ్డి విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణలో అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ తీసుకున్న సత్కార్యాలకు నిదర్శనంగా నిలిచింది.

## రికార్డు స్థాయిలో స్వామి వారి హుండీ ఆదాయం



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను లెక్కించారు. గురువారం రాహుకేతుదోష నివారణ మండపంలో లెక్కింపులో పాల్గొన్నారు. స్వామి అమ్మవార్లకు హుండీల్లో 40రోజుల్లో సమర్పించిన కానుకలను లెక్కించారు. ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి సూచనలతో డెప్యూటీ ఇఓ ఎన్.ఆర్.కృష్ణారెడ్డి,ఎసి కస్తూరిల పర్యవేక్షణలో లెక్కించిన హుండీల్లో రూ.2కోట్ల 46లక్షల రెండు వేల నూట ఇరవైమూడు వచ్చినట్లు దేవస్థానం అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఇఓ బాపిరెడ్డి మాట్లాడుతూ భక్తుల సంఖ్యతో పాటు హుండీల్లో సమర్పించిన కానుకలు పెరుగుతున్నాయన్నారు. స్వామి అమ్మవార్ల దర్శనాలతో పాటు ప్రవేశ దర్శన టిక్కెట్లు ద్వారా కూడా ఆదాయాలు పెరుగుతున్నాయని వివరించారు.రాబోవు రోజుల్లో ఇంకా ఆదాయాలు పెరుగుతాయని వివరించారు.హుండీల్లో భక్తులు బంగారు ఆభరణాలు 62 గ్రాములు వెండి 635కిలోల 800 గ్రాములు నాగపడగల రూపంలో వచ్చాయని వివరించారు. కాగా అమెరికా కరెన్సి 101 నోట్లు మలేషియా 55, ఆస్ట్రేలియా 10 సింగపూర్ 4 శ్రీలంకకు సంబంధించినవి 7 వచ్చినట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు.

## పల్లె పండుగ పనులు ఈనెలాఖరిలోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్



తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పల్లె పండుగ కార్యక్రమ ంలో భాగంగా పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేసి ఈ ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఎలాంటి అలసత్వం సహించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి పంచాయతీ రాజ్, డ్వామా అధికారులతో పల్లె పండుగలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనుల పురోగతిపై వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుఉత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన గ్రామ అభివృద్ధి పనులు సీసీ రోడ్లు ఈ వారం చివరికి 16 కోట్ల రూపాయలు వచ్చే వారాంతానికి 24 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి మొత్తం 40 కోట్ల రూపాయల పనులు పురోగతి చూపాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్ష్యం మేరకు ఇంజనీరింగ్ పనులు, సీసీ రోడ్ల నిర్మాణం, అనిమల్ షెడ్స్ తదితర పనులను వేగవంతం చేయాలన్నారు. పుత్తూరు, సత్యవేడు, నాగలాపురం, వడమాల పేట మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయని పురోగతిని చూపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ, డీఈలు, ఏఈలు, ఎంపీడీవోలు, ఏపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ముప్పారపు



తిరుపతిహెల్త్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : తిరుపతికి చెందిన ప్రముఖ న్యాయవాది ముప్పారపు బాలకృష్ణమనాయుడు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. తిరుపతి ఐదవ జిల్లా అడిషనల్ సెషన్స్ కోర్టు, ఫ్యామిలీ కోర్టులో వారు మూడు ఏళ్ళ పాటు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించనున్నారు. గతంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గాను, స్పెషల్ గవర్నమెంట్ ప్లీడరుగా పనిచేసి ప్రభుత్వం వద్ద రెండు పర్యాయములు ఉత్తమ సేవా పతకం పొందారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులుగాను, తిరుపతి నగర లీగల్ సెల్ అధ్యక్షులుగా కూడా సేవలు అందించారు. ముప్పారపు బాలకృష్ణమనాయుడు సేవలను గుర్తించిన కూటమి ప్రభుత్వం మరో సారి ఆయన్ను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించింది.

## భక్తిప్రత్తులతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

చంద్రగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం భక్తిప్రత్తులతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) నిర్వహించారు. ఈ నెల 18 నుండి కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయశుద్ధి గావించడం సంప్రదాయంగా వస్తున్నది. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పోటు, పూజా సామగ్రి, తదితర వస్తువులను పవిత్ర పరిమళ జలాలతో ప్రోక్షణ గావించి, పరిశుద్ధ జలాలతో శుభ్రం చేశారు. స్వామివారి మూలవిరాట్‌ను వస్త్రంతో పూర్తిగా కప్పివేసి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పుసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ, తదితర సుగం ద్రవ్యాల మిశ్రమంతో కూడిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణ గావించారు. అనంతరం భక్తులకు సర్వదర్శన భాగ్యం కల్పించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆనవాయిగా తిరుపతికి చెందిన పరదాల మణి స్వామివారికి రెండు పరదాలను, కురాళాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాద్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

**CLASSIFIED**

I,**RAEE MAMATHA** (old name), W/o Pyneni Murali Krishna, R/at D.No.2-40, Pullaiahgaripalli (V), Rangampeta (P),Chandragiri (M), Tirupati Dist.A.P. I have changed my name to **PYNENI MAMATHA** W/o Pyneni Murali Krishna. Henceforth I shall be known as **PYNENI MAMATHA** (New Name)